# ‘కిట్స్’లో పుస్తక ఆవిష్కరణ

హసన్‌పర్తి, సెప్టెంబరు 17: ఎర్రగట్టుగుట్టవద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పుస్తకావిష్కరణ జరిగింది. కళాశాలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.అం డాల్ రచించిన స్ట్రెంథ్ ఆఫ్ మెటిరియల్స్ ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్స్ పుస్తకాన్ని కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మన్ మూర్తిరాజు, సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ట్రెజరర్ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ప్రతీ అధ్యాపకుడు బోధనతో పాటు సాంకేతికజ్ఞానాన్ని నెమరువేసుకుంటూ నూతన పోకడలపై పుస్తకాలు రాయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి, డీన్ అడ్మిన్ రమేశ్‌రెడ్డి, ప్రొఫెసర్ శివాని, నిర్మలాదేవి, సుధీర్‌రెడ్డి, పీఆర్వో దాసరోజు ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల యజమాన్యం



జరిగే
టీఆర్
వారం
రమేశ్
చూసి
గ్రామ
వెంక

నమస్తే తెలంగాణ 7

నమస్తే వరంగల్
ntnews.com ntwarangal.com



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు

# పరిశోధనలు చేస్తే.. పుస్తకాలు రాయవచ్చు

## రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు

భీమారం,సెప్టెంబర్17: పరిశోధనలు చేస్తే పుస్తకాలు రాయవచ్చని రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు. భీమారం కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆండాళ్ రచించిన 'స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్' అనే పుస్తకాన్ని కెప్టెన్ లక్ష్మీకాంతారావు, కిట్స్ కాలేజీ గవర్నింగ్ బాడీ చైర్మన్ మూర్తి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధన వ్యాసాలను, పుస్తకాలను రాయాలని సూచించారు. కార్యక్రమంలో కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, ప్రొఫెసర్లు రమేశ్‌రెడ్డి, శివాని, నిర్మలాదేవి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమృత వర్షిణికి చెందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి పాల్గొన్నారు.

18/9/18 P-11

# కిట్స్ కళాశాలలో పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆండాళ్ రచించిన 'స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్ ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్స్' పుస్తకాన్ని ఆ కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మన్ డాక్టర్ మూర్తిరాజు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మీకాంతరావు, ట్రెజరర్ నారాయణరెడ్డి సోమవారం సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు మాట్లాడారు. అసోసియేట్ ప్రొఫెసర్ అండాల్ కళాశాలలో బోధించడమే కాకుండా సంబంధిత సబ్జెక్టులో పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు. అధ్యాపకులు తమ అనుభవంతో పుస్తకాలు రాయడం వల్ల విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ పుస్తకం ద్వారా యూపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావచ్చున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోకొరెడ్డి, పీఆర్వో ప్రభాకరాచారి, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీకాంతరావు, ఇతరులు

నవతెలంగాణ